పల్లవి :లోకాలే గెలవగ నిలిచినా స్నేహాల విలువలు తెలిసినా

ఈ ప్రేమ సరిగమ నువ్వేగా

కాలాన్నే కదలక నిలిపినా ఆకాశం భూమిని కలిపినా

ఏదైనా వెనకన నువ్వేగా

ఎన్నెన్నో వరములు కురిసిన గుండెల్లో వలపై

ఎగసిన ఈ ఆనందం నీ చిరునవ్వేగా

నీతోనే కలిసిన క్షణమున నీలోని అణువణువున

నీవే నీవే నీవే నీవుగా ||పల్లవి||

ఈ పువ్వు కోరిందిరా ప్రేమాభిషేకాలనే నా చూపు పంపిందిలే పన్నీటి మేఘాలనే

బుగ్గపై చిరు చుక్కపై జుట్టుపై సిరిబొట్టుపై నాతోనే నువ్వుండిపో

ఊపిరై ఎద చిలిపినై ఊపునై కనుచూపునై నీలోనే నేనుంటినే

నీ రామచిలుకను నేనై నా రామచంద్రుడు నీవై

కలిసే ఉంటే అంతే చాలురా ||పల్లవి||

ఈ రాధ బృందావనం సుస్వాగతం అందిరా నా ప్రేమ సింహాసనం నీ గుండెలో ఉన్నదే

పక్కగా రారమ్మని కమ్మగా ముద్దిమ్మని ఎన్నాళ్లు కోరాలిరా

ఎప్పుడూ కనురెప్పలా చప్పుడై ఎదలోపల ఉంటూనే ఉన్నానుగా

సన్నాయి స్వరముల మధురిమ పున్నాగ పువ్వుల ఘుమ ఘుమ

అన్నీ నీవై నన్నే చేరరా ||పల్లవి||



Contributed By: Swathi T